తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల    కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం
22 మార్చి 2026

పేజీలు : 8

Follow :




### మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం

## నిలువెత్తు నిదర్శనం

**ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు**

**పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని చందపల్లి వద్ద గల ఈద్గా సమీపంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, మైనారిటీ సోదరులు, మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు

**వాటర్ ట్యాంకులను పరిశీలించి పలు సూచనలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ**



**సుల్తానాబాద్,మార్చి 21(జనంసాక్షి) :**
ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు వేసవికాలంలో మున్సిపల్ ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు పలు చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ తెలిపారు. శనివారం మున్సిపల్ పరిధిలో గల మార్కెట్ పక్కన గల నీటి ట్యాంక్ పైకి వెళ్లే పైపు లీకేజ్ ఉన్నందున, 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి లీకేజీ సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా,అశోక్ నగర్ బావిని పరిశీలించి బ్లీచింగ్ పౌడర్ వేయాలని సూచించి, బావిలో ఇతర జంతువులు కానీ, వస్తువులు పడకుండా బావి చుట్టూ ఫెన్సింగ్ చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ ఆదేశాలు జారీ చేశారు.



### రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 21 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ప్రభుత్వ సలహాధారు షబ్బీర్ అలీకి, సీనియర్ నాయకులు నయీమ్ కి,యువ నాయకులు ఇలియాజ్ కి రంజాన్ శుభాకాంక్షలు తెలియచేయండి జరిగింది. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నత మైనదని చాటి చెప్పే రంజాన్ పండగ లౌకిక వాధానికి,మత సామరస్యానికి ప్రతీక అని,ప్రతీ ఒక్కరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హిందూ,ముస్లిం లు అందరూ ఐక్యంగా పండగ జరుపుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తో పాటు ఎస్పీ రాజేష్ చంద్ర,ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఆర్డీవో వీణ పాల్గొన్నారు.

## అల్లా నిండు దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

**ఘనంగా ఈద్-ఉల్-పీతర్. ముస్లిం మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్పర్సన్ రాధాకృష్ణ**

**సుల్తానాబాద్,మార్చి 21(జనంసాక్షి) :** అల్లా నిండు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, రంజాన్ పండుగ అందరికీ ఆనందం సంతోషం నింపాలని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శనివారం అతి పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక అలంగిర్ ఈద్గా వద్ద ముస్లిం మైనార్టీలు చేస్తున్న ప్రత్యేక ప్రార్థన వద్దకు వెళ్లి, ప్రార్థనల అనంతరం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి అలై బలై తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ రంజాన్ మాసం లో ముస్లిం మైనార్టీ యువతి యువకులు పెద్దలు నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగ బంధువులు కుటుంబ సభ్యులతో సంతోషాలతో జరుపుకోవడం మంచి సాంప్రదాయమన్నారు. యూత్ కాంగ్రెస్ జాతీయ మాజీ, కార్యదర్శిఉట్ల వరప్రసాద్, కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, తొర్రికొండ ప్రభాకర్, చింతల రాజు, గరిగే శోభారాణి శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, అమిరిశెట్టి శ్రావణి రాకేష్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ తదితరులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ ప్రేమ దయ సోదర భావం దాతృత్వం ఐక్యతను పెంపొందిస్తుందని ఉట్ల వరప్రసాద్,కౌన్సిలర్ వరప్రదీప్ తెలిపారు.

## రంజాన్ వేడుకల్లో మన నేతలు

**సుల్తానాబాద్,మార్చి 21(జనంసాక్షి) :**
రంజాన్ పర్వదిన వేడుకల్లో సుల్తానాబాద్ పట్టణంలో పలువురు,నేతలు ముస్లిం మైనార్టీ యువకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్, మాజీ ఎంపిటిసి సురేష్ సూర శ్యామ్, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్, తోపాటు తదితరులు రంజాన్ వేడుకల్లో పాల్గొని అలైబలై తీసుకున్నారు. పలు కార్యక్రమాలలో ముస్లిం మైనార్టీ నాయకులు సలీం గోరే నదీమ్ పుచ్చు కలీం రఫీక్ పహీం, సర్వర్, రఫిక్, సాజిద్, హకీమ్, హైదర్, మోబిన్, తాహెర్, నన్ను,నవాబ్, నయీమ్, అన్వర్, యాసీన్,అన్వర్,ముస్తఫా, తో పాటు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కదంబపూర్ లో,జరిగిన రంజాన్ వేడుకల్లో కోడం అజయ్,సునీల్ పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.






లక్ష్మి నారాయణకు వైద్యం అందిస్తున్న డాక్టర్ల బృందం

వార్తా లోపలి పేజీలో


## ఉపవాస దీక్షల ద్వారా సేవా భావంతో ముందుకు సాగాలి

**రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు డీసీపీ బి. రామ్ రెడ్డి శుభాకాంక్షలు**



**గోదావరిఖని,జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద ఉన్న ఈద్గ ను సందర్శించి బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరు లకు డిసీపీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా డిసీపీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం శాంతి, సహనం, దయ, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో ప్రశాంతమైన శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉపవాస దీక్షల ద్వారా సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. రంజాన్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకునేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా, పరస్పరం సహకరించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని డీసీపీ విజ్ఞప్తి చేశారు. డిసిపి వెంట గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, ఎస్ ఐ లు ఉన్నారు.

# ఎమ్మెల్యే విజయ రమణారావు కు అడుగడుగునా నీరాజనం

○ ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు నిలువెత్తు గజమాలతో సన్మానం

○ దుబ్బపల్లి నుండి పెద్దపల్లి వరకు భారీగా కొనసాగిన బైక్ ర్యాలీ

**పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పెద్దపల్లి కి వస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కు పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనం పలికారు.భారీ బైక్ ర్యాలీ కాంగ్రెస్ జెండాలతో ఘన స్వాగతం పలికారు. సుల్తానాబాద్ మండలం దుబ్బ పల్లి వద్ద పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి భారీ బైకురాలితో ఘన స్వాగతం పలికారు.బానసంచా పేలుస్తూ ఉత్సాహంగా ర్యాలీ కొనసాగింది మండలంలోని భూపతిపూర్, గర్రెపల్లి, కాట్నపల్లి,శాస్త్రి నగర్ లతో పాటు సుల్తానాబాద్ నుండి పెద్దపల్లి వరకు ర్యాలీ ని కొనసాగించారు.పార్టీ శ్రేణులు మాజీ ఎంపీటీసీ వల్ల సురేష్ క్రేన్ సహాయంతో నిలువెత్తు గజ మాల వేయగా పలువురు శాలువాలు గజ మాలలు మహారాజా టోపీలు, శాలువాలు తల్వార్ల ను అందించి సత్కరించారు. మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాసేపు ఆగి పార్టీ శ్రేణులు ఉత్సాహం నింపారు. కార్యకర్తలు పూలమాలలు వేసిన అనంతరం బైక్ ర్యాలీ పెద్దపల్లికి కొనసాగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ మెన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, నూగిళ్ళ మల్లయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మండలంలోని సర్పంచులు, మాజీ



సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టలు పెద్ద సంఖ్యలో మండలంలోని పార్టీ శ్రేణులతో పాటు విజ్ఞన అభిమానులు పాల్గొన్నారు.






## ఈనెల 23న కలెక్టరేట్ ముందు గొర్లకాపరుల గొంగడి ధర్నా

○తమ జీవనోపాధి, మార్కెట్ స్థలాల రక్షణ కోసం చారిత్రాత్మక పోరాటం

○ మారం తిరుపతి యాదవ్ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)

**పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలోని గొర్రె కాపరుల హక్కులు,ఆత్మగౌరవం, మార్కెట్ స్థలాల రక్షణ కోసం ఈ నెల 23న పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు గొంగడి ధర్నా నిర్వహించనున్నట్లు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నాయకులు ప్రకటించారు. పెద్దపల్లిలోని సంఘ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ తమ జీవనోపాధిని, మార్కెట్ స్థలాలను కాపాడుకోవడానికి ఇది ఒక చారిత్రాత్మక పోరాటమని అన్నారు. హక్కుల కోసం నిశ్శబ్దంగా ఉంటే భవిష్యత్తు అంధకారమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొంగడి ధర్నాకు జిల్లాలోని ప్రతి గ్రామం నుండి యాదవులు, కురుమలు, గొర్రె కాపరులు తమ సాంప్రదాయ గొంగడి ధరించి తరలి వచ్చి తమ ఐక్యతను, శక్తిని ప్రభుత్వానికి చాటిచెప్పాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గొంగడి ధర్నా ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్ల అంజయ్య యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి కార్మిక శాఖ అధికారినిపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఫిర్యాదు

**పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) :**
పెద్దపల్లి కార్మిక అధికారిని హేమలత భవన నిర్మాణ కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం చెన్నూర్ నియోజవర్గం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామికి దళిత బహుజన లేబర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం వినతిపత్రం అందజేశారు. అనంతరం కైలాసం మాట్లాడుతూ పెద్దపల్లి కార్మిక అధికారి హేమలత ప్రభుత్వం నుంచి కార్మికులకు రావాల్సిన ఆర్థిక సహాయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన బెనిఫిట్ బిల్లులను వరుసగా తిరస్కరిస్తూ అనవసరపు కొర్రీలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఈ అంశంపై గతంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయగా వారు మందలించినా సదరు అధికారిణి తీరులో మార్పు రాలేదని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కార్మిక అధికారిని తక్షణమే బదిలీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలను కార్మికులకు అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన వెంట దార మధు ఉన్నారు.



## రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) :**
రంజాన్ పర్వదినం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఈద్గ వద్ద ముస్లిం సోదరులకు ఆలింగనం (అలాయ్ బలై) చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం సోదరభావం, సహనం, దాతృత్వం మరియు శాంతి సందేశాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనసును శుద్ధి చేసుకోవడం, పేదలకు సహాయం చేయడం ఈ పర్వదినం యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ పవిత్ర సందర్భంలో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ కౌన్సిలర్ మోబిన్, పెంచల శ్రీధర్, నాంసాన్ని సరేష్ బాబు, పూదరి చంద్రశేఖర్, ఫహీం,జావేద్, బిఆర్ఎస్ నాయకులు ముఖిమ్, లవన్,కాశీపక వాసు, ఖాదర్, వీరేశం,పల్లె మధు,కుక్క మనోజ్, ప్రేమ సాగర్,కిషోర్,గాజుల అరుణ్, మైనార్టీ సోదరులు మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోదరభావంతో మెలగడమే రంజాన్ సందేశం

ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు

బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష

**పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) :**
సోదరభావంతో మెలగడమే రంజాన్ సందేశమని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా ఛైర్ పర్సన్ దాసరి ఉష అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని చందపల్లి ఈద్గాను సందర్శించి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు ముగించుకున్న ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి, మత సామరస్యానికి గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, లోక కల్యాణం కోసం ప్రార్థనలు చేయడం అభినందనీయమన్నారు. ఆమె వెంట నాయకులు అలువాల రాజేందర్,ఎండి.మాలిక్, మురుమూరి శేఖర్, గాజుల రమేష్, మేరుగు సాగర్, ఎనగందుల నిరంజన్,ఆముదాల అరుణ,మచ్చ రాహుల్, కల్వల చరణ్,అజీమ్, ఖలీల్, అబ్బు, రజనీకాంత్, పలువురు ముస్లింలు పాల్గొన్నారు.



## సిద్దిపేట జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు పెద్దపల్లి జిల్లా రైతులకు ఆహ్వానం

- జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి క్లస్టర్ నుండి ఉచిత రవాణా సౌకర్యంతో బస్సు ఏర్పాటు

- బి శ్రీనివాస్. (జిల్లా వ్యవసాయ శాఖ అధికారి)

**పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు సిద్దిపేట జిల్లా పర్యటన.పెద్ద బహిరంగ సభకు సన్నాహాలు.నర్మెట్ట గ్రామంలో 300 కోట్లతో నిర్మించిన అయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం.ప్రస్తుత యాసంగి రైతు భరోసా నిధులు కూడా విడుదల.పెద్దపల్లి జిల్లా లో రైతు సోదరి సోదరులకు విజ్ఞప్తి.నేడు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , సిద్దిపేట జిల్లా, పుంగనూరు మండలం, నర్మెట్టా గ్రామంలో 300 కోట్ల తో నిర్మించిన అయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం అదే వేదికపై ప్రస్తుత యాసంగి సీజన్ సంబంధించిన, ఎకరానికి రూ 6000/- రూపాయల పెట్టుబడి సహాయం రైతు భరోసాన్ని నిధుల విడుదల కార్యక్రమాలు ఉంటాయి.ఇందుకు కు గాను పెద్దపల్లి జిల్లా లో గల ప్రతి (ఏ ఈ ఓ క్లస్టర్) నుండి రైతులు ముఖ్యమంత్రి ప్రోగ్రాంలో పాల్గొనుటకు ఉచిత రవాణా బస్సు ఏర్పాటు చేయడమైనది.ఈ ఉచిత రవాణా బస్సు లో ఉచిత అల్ప హారం, లంచ్, రాత్రి భోజన సదుపాయాలు కల్పించానైనది. ఉచిత రవాణా బస్సు ప్రతీ ఏఈవో క్లస్టర్ నుండి నేడు ఉదయం 10 బయలుదేరుతాయి. రైతు సోదరి సోదరులు మీ గ్రామ సర్పంచులు లేదా మీ వ్యవసాయ విస్తరణ అధికారులు లను సంప్రదించి పేర్లు తప్పక నమోదు చేసుకొని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రోగ్రాంలో పాల్గొన వలసిందిగా వ్యవసాయ శాఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం.



# సింగరేణి అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు అత్యవసరం

## బిఎంఎస్ వేజ్ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సింగరేణి బిఎంఎస్ అభిప్రాయపడింది. ఈ మేరకు క్రింది ముఖ్య అంశాలను ప్రతిపాదించింది: సింగరేణి సంస్థ అభివృద్ధి దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంపాట ద్వారా సాధించాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు అయిన ట్రాన్స్కో, జెన్కో నుండి సింగరేణికి రావలసిన 50వేల కోట్ల బకాయిలను తక్షణమే వసూలు చేయాలి. సింగరేణి కార్మిక సంఘాల మెంబర్షిప్ వసూళ్లను కోల్ ఇండియా నమూనాలో అమలు చేయడానికి యాజమాన్యం సహకరించాలి.శనివారం జాతీయ బిఎంఎస్ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్చార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి  ఆధ్వర్యంలో, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతినీ హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కలుసుకుని పలు ముఖ్య అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా  కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ సమగ్ర అభివృద్ధి, కార్మికుల భవిష్యత్తు భద్రత దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంపాట ద్వారా పొందడం అత్యంత అవసరమని తెలిపారు. అలా చేస్తే సంస్థ ఆర్థికంగా బలపడటంతో పాటు కార్మికులకు భవిష్యత్ భద్రత కలుగుతుందని పేర్కొన్నారు. దీనికి స్పందించిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఈ విషయంలో బిఎంఎస్ సహకారం కూడా అవసరమని కోరగా, లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు.



అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో నుండి సుమారు 50,000 కోట్ల బకాయిలను వెంటనే వసూలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చైర్మన్ గారు స్పందిస్తూ, బడ్జెట్ అనంతరం ఈ బకాయిల చెల్లింపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.సింగరేణిలో కార్మిక సంఘాల సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థలో అధిక రాజకీయ జోక్యం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటూ, కోల్ ఇండియా నమూనాలో చెక్-ఆఫ్ సిస్టమ్ ద్వారా మెంబర్షిప్ సబ్స్క్రిప్షన్ వసూలు చేయడానికి యాజమాన్యం సహకరించాలని కోరారు. దీనిపై చైర్మన్  డైరెక్టర్ (పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్)తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో పి. మాధవ నాయక్ (ఏ బి కే మిస్ కార్యదర్శి), మంద రమాకాంత్ (పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి), యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు చైర్మన్ కు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.అనంతరం చైర్మన్ లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించారు.



## నవోదయలో సీట్లు సాధించిన 'అక్షర' విద్యార్థులు

**రామడుగు(జనంసాక్షి):**
ఇటీవల ప్రకటించిన నవోదయ ఎంట్రన్స్ ఫలితాలలో అక్షర హై స్కూల్ విద్యార్థులు ఆరోహి, శివమనితేజ, నిక్షిత 2026-27 విద్యా సంవత్సరానికి గాను సీట్లు సాధించారు. వీరిని కరస్పాండెంట్ మినుకుల మునీందర్ విద్యార్థులకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. ఆరోహి ఓవరాల్‌గా 16 వ ర్యాంక్, శివమనితేజ 19 వ ర్యాంక్, నిక్షిత 107 వ ర్యాంక్ సాధించారు. గత సంవత్సరములో కూడా 3 సీట్లు వచ్చాయి, ప్రతి సంవత్సరము నవోదయ లో సీట్లు సాధిస్తూ  నాణ్యమైన విద్యకు అక్షర హై స్కూల్ చిరునామాగా నిలిచిందని డైరెక్టర్ రాధ ,ఉపాధ్యాయులు కొనియాడారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

- ○మసీదులు, ఈద్గాల వద్ద ముస్లిం మైనార్టీల ప్రత్యేక ప్రార్థనలు
- ○ముస్లిం మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 21 (జనంసాక్షి):**
పట్టణములో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఈద్గాలో ఏర్పాటు చేసిన రంజాన్ ముగింపు కార్యక్రమంలో హిమామ్ రఫిక్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. ఈద్ అల్-ఫితర్ ప్రేమ, సంరక్షణ, కరుణ మరియు సర్వశక్తిమంతుని పట్ల కృతజ్ఞత చూపే పండుగనే రంజాన్‌యని అన్నారు. రంజాన్ నెలలో ముస్లింలు ఉపవాసం ఉంటారని, సర్వశక్తిమంతుని అవిధేయతకు దారితీసే అన్ని కార్యకలాపాలకు దూరంగా ఉంటారని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లిములు సహూర్, ఇఫ్తార్, తరావీహ్ ప్రార్థన కఠినమైన దినచర్యను అనుసరిస్తారన్నారు. ముస్లిములు జకాత్ (తప్పనిసరి విధి) చెల్లించడం ద్వారా పేదలకు సహాయం చేస్తారని అన్నారు.  ఈ విషయాలు వారికి సర్వశక్తి మంతు నితో కనెక్ట్ అవ్వడానికి, ఆధ్యాత్మికంగా వారికి జ్ఞానోదయం కలిగించడంలో సహాయపడతాయన్నారు. ఈద్ మన పాత్రను మరియు అల్లాపై మనకున్న సంపూర్ణ విశ్వాసాన్ని మెరుగుపరుస్తుందని,  ఈద్ మన ఐక్యత మరియు సోదరభావాన్ని బలపరిచే అవకాశాన్ని కూడా అందిస్తుందని,  ఈద్ ఒకే దేవునిపై ప్రేమ, కరుణ, కృతజ్ఞత మరియు విశ్వాసాన్ని సూచిస్తుందన్నారు.



ఆనంతరం పండుగ సందర్భంగా పట్టణములోని రాజకీయ నాయకులు, కార్పోరేటర్స్ దేవనపల్లి చక్రపాణి, బుర్ర శశికళముత్యాలుగౌడ్, మారెల్లి సుశీలారాజిరెడ్డి, అనుము స్వరూపరాములు, గుండేటీ రాజేశ్, బండ రమేష్ రెడ్డి, గడ్డం తిరుపతియాదవ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌లు ముస్లీంలను కలుసుకుని అలయ్ బలాయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఎఎస్సై తిరుపతి రెడ్డి, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు ఎం.డీ. అక్రమోద్దీన్, మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.







## భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ వేడుకలు

**ఎలిగేడు,మార్చి 21(జనంసాక్షి) :**
ఎలిగేడు మండలం శనివారం రోజున భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ సందర్భంగా ఎలిగేడు మండల కేంద్రములో ముస్లీ సోదరులు జామా మసీదు లో పార్థనలు నిర్వహించి స్వీట్లు పంపిణి చేసి రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఏర్పాటు చేసిన విందుకు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్,ఉపసర్పంచ్ ముంజ నరేష్ హాజరై ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

# మారసం నిర్వహణలో "ప్రపంచ కవితా దినోత్సవం"

**సిరిసిల్ల టౌన్ మార్చి 21 (జనం సాక్షి)**
ప్రతి కవి రచయిత సామాజిక అంశాలను తీసుకుని కవిత్వీకరించాలని ప్రముఖ కవి జూకంటి జగన్నాథం అన్నారు. సిరిసిల్లలోని అక్షర చైతన్య గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన కవిత్వం సంభాషణ పై మాట్లాడారు.కవితా వ్యక్తీకరణ ద్వారా భాషా వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, అంతరించిపోతున్న భాషల గళాన్ని వినిపించే అవకాశాలను పెంచడం అనే లక్ష్యంతో, యునెస్కో 1999లో పారిస్‌లో జరిగిన తన 30వ సర్వసభ్య సమావేశంలో మార్చి 21ని ప్రపంచ కవితా దినోత్సవంగా తొలిసారిగా ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యం లో ఈ రోజు మానేరు రచయితల సంఘం సిరిసిల్ల లోని అక్షర చైతన్య గ్రంథాలయం లో ప్రపంచ కవితా దినోత్సవం జరిపింది."మానేటి స్వరం" పేరుతో జరిపిన కార్యక్రమంలో ప్రముఖ కవి, డా దాశరథి పురస్కార గ్రహీత జూకంటి జగన్నాథం స్వీయ కవితా పఠనం- సంభాషణం కార్యక్రమాన్ని నిర్వహించింది.మొదట మారసం 37 ఏండ్ల ప్రస్థానాన్ని వివరించిన మారసం ప్రధాన కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్ సభకు స్వాగతం పలికారు.మారసం వ్యవస్థాపకులు సాహిత్య అకాడెమి అవార్డు గ్రహీత డా పత్తిపాక మోహన్ ప్రపంచ కవితా దినోత్సవం ఆవిర్భావ, వికాసాల గురించి వివరించారు. తంగెళ్లపల్లి నుండి తెలంగాణమంతా విస్తరించిన జూకంటి కవితా పరిణామాల్ని వివరించారు.కవి జూకంటి తాను పుట్టిన సిరిసిల్ల తంగళ్లపల్లి ని, తనను ప్రభావితం చేసిన అమ్మమ్మ ఊరు తంగళ్లపల్లి లోని పాండవ కథలు, హరికథల నేపథ్యాన్ని ప్రస్థానాన్ని వివరించారు. తొలుత తనను ప్రభావితం చేసిన జక్కని వెంకటరాజం, కనపర్తి, నిజాం వెంకటేశం లను




జ్ఞాపకం చేసుకున్నారు. తొలుత పత్రికలు ఇచ్చిన లక్ష్మీరాజం సహృదయతలు యది చేసుకున్నారు. సిరిసిల్ల గ్రంథాలయం లోని తాను చదివిన వేలాది పుస్తకాలను స్మరించుకున్నారు. అధ్యయనం అవసరమని అది మంచి చెడులను బేరీజు వేసే శక్తినిస్తుందని అన్నారు. పూలే గులాంగిరి ని అంబేద్కర్ ను చదవాలని, ముఖ్యంగా బిసి లు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. జీవితం కవిత్వం విడదీయలేందని చెబుతూ తరువాత "పాతళ గరిగే" "ఇండియా ప్రైవేట్ లిమిటెడ్" లోంచి కవితలు వినిపించారు.కార్యక్రమం లో మారసం కోశాధికారి కవి ఎలగొండ రవి, కవి వెంగళ లక్ష్మణ్, అక్షరచైతన్య గ్రంథాలయ స్థాపకులు నాగుల పూర్ణచందర్, రచయిత, జర్నలిస్ట్ అల్లె రమేష్, కవులు దూడం గణేష్, గుండెల్లి వంశీ కృష్ణ, తాటిపాముల కిరణ్, వేముల మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**గంభీరావుపేట మార్చి 21 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్ నెంబరు టీఎస్ 23, టీ 7337 నెంబర్ గల ఇసుక టాక్టరు శనివారం రోజు పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు వారికి పెద్ద కాలువ నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గంభీరావుపేట కు చెందిన ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసి డ్రైవరు సిరాజ్ ఓనర్ను రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు, అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## లక్ష్మినారాయణకు వైద్యం అందిస్తున్న డాక్టర్ల బృందం..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ పేషెంట్ మైన్ ఆక్సిడెంట్ కారణంగా ఆయనకు ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది.దానికి గాను సింగరేణి ప్రోటోకాల్ ప్రకారం సింగరేణి డాక్టర్లచే కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ శనివారం సింగరేణి ఏరియా హాస్పిటల్ రామగుండం అడ్మిషన్ లో ఉన్న లక్ష్మీ నారాయణకు న్యాయం చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్లు పరీక్షించి రోగి వివరాలు సేకరించారు.వివరాలను త్వరలో కార్పొరేట్ హాస్పిటల్ సింగరేణి కొత్తగూడెంకు పంపించబడతాయి. పంపించిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు డాక్టర్ అంబికా ఏ సీఎంవో, డాక్టర్ శ్రీకాంత్ రామకృష్ణా పూర్, డాక్టర్ వెంకటరమణ, రామకృష్ణాపూర్, డాక్టర్ అరవింద్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

- **మసీద్, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు**
- **ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

**హుజూరాబాద్, మార్చి 21 (జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా శనివారం ఈద్-ఉల్-ఫీతర్ పండుగను హుజూరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ముస్లింలు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలు ఉదయం నుంచే ఆనందోత్సవాలతో మసీదులు, ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నూతన వస్త్రాలు ధరించిన ముస్లింలు ప్రత్యేక పండుగ ఈద్-ఉల్-ఫీతర్ సమాజ్ చదివి సర్వ మానవాళి క్షేమం కోరుతూ అల్లాహ్ను వేడుకున్నారు. హిందూ, ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదు, ఈద్దాల వద్ద ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు జరిపించి రంజాన్ విశిష్టతను గురించి వివరించారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్, మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్లు ప్రతాప తార తిరుమల్ రెడ్డి , గందె శ్రీనివాస్, గోస్కుల రాజ్ కుమార్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఈద్ ముబారక్ తెలియజేశారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ఈద్గాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**పెద్ద కొడప్గల్ మార్చి 21 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని పెద్ద కొడప్గల్, కాటేపల్లి, కాస్లాబాద్, తదితర గ్రామాలలో శనివారం రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. నూతన వస్త్రాలు ధరించి ఉదయాన్నే ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. అనంతరం ఒకరికొకరు ప్రేమతో ఆలింగనం చేసుకుని ఈద్ ముభారక్ తెలుపుకున్నారు. కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో కలిసి పండుగ ప్రత్యేక వంటకాలను స్వీకరించారు. పోలీసులు భద్రత కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## పద్మశాలి ఉగాది పురస్కారాలను అందుకున్న పద్మశాలి సంఘం నేతలు

**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, రొంపికుంట మాజీ సర్పంచ్ కుందారపు బాపు, సిద్దిపల్లె మాజీ సర్పంచ్, పద్మశాలి మంథని నియోజక వర్గ నాయకులు తాటికొండ శంకర్, పద్మశాలి సంఘం మండల నాయకులు బత్తుల సమ్మయ్య, మెరుగు వెంకటేష్ పద్మశాలి ఉగాది పురస్కారాలను అందుకున్నారు. శనివారం హైదరాబాద్ లో పద్మశాలి చేనేత రాష్ట్ర ఐక్యవేదిక, పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా వారు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా చేనేత పద్మశాలి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు వాళ్ళకటి రాజకుమార్, డీస్పీ చిలుకూరు వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్లు టిపళ్ళల్లి రమేష్, మార్తా రమేష్, బత్తుల రాజు తో పాటు అధిక సంఖ్యలో పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ముస్తాబాద్ మార్చి 21 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున ఈద్ ముబారక్ శు భాకాంక్షలు తెలుపుతున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో కులాల కోతితంగా ప్రభుత్వం పనిచేస్తుంది. మనకు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ పాషా, మాచి మండల కో ఆప్షన్ సభ్యులు అన్వర్, సాదుల పప్పు, ఎండి అన్వర్, జంగిర్ బాయ్, ఎండి మునాఫ్, ఉప సర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గజల్ రాజు,బద్దిపడగే అనిల్ , ఎస్సై గణేష్, బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం...

**ముత్తారం మార్చి 21(జనంసాక్షి )** ముత్తారం మండలం మైదంబండ గ్రామంలోని ఎస్సి కాలనీలో ఉపాధి నిధులతో మంజూరు కాబడిన రూ.5 లక్షలతో నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్లుకు శనివారం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివ కుమార్ హాజరై పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తీరుపై అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులు బియ్యని పద్మ రాజబాబు, జక్కుల చంద్రమౌళి, ధార శంకర్, రేకుంట్ల దివ్యరాణి రాజు, పెద్దమ్మల గట్టు స్వామి, గసిగంటి సాగర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.





## దీక్షకు ప్రతి ఒక్కరు తరలి రావాలి రవీందర్

**పెద్ద కొడప్గల్ మార్చి 21 (జనంసాక్షి):** ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా ఆధ్వర్యంలో నిర్వహించే నిరాహారదీక్షను తరలిరావాలని ఎమ్మార్పీఎస్ పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షులు సర్వగల్ల రవీందర్ మాదిగ తెలిపారు. శనివారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో నిరాహార దీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో మార్చ్ 30వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన హక్కుల సాధనకై అన్ని గ్రామాల నుంచి మాదిగ, మాదిగ ఉపకులాలతో పాటు ఎస్సీలో ఉన్న సబండ వర్గాలు నిరాహార దీక్షకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాపయ్య, పీరయ్య, భీమయ్య, సాయిలు, అశోక్, హన్మండ్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదివరహస్వామిని దర్శించుకున్న మంత్రి పిఏ

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామిని శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పిఏ ఆకుల చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది మంత్రి పిఏ ఆకుల చంద్ర శేఖర్ను శాలువాతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## కల్దుర్కి సహకార సంఘంలో శనగ కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన నాయకులు

**బోధన్, మార్చి 21 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం కల్దుర్కి సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం నాఫెడ్ మరియు కల్దుర్కి సొసైటీ ఆధ్వర్యంలో శనగ కొనుగోలు కేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల, వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, నాయకులు గణపతి రెడ్డి, ప్రకాష్ పటేల్, కల్దుర్కి సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, రాంపూర్ సర్పంచ్ డోలే సాయికుమార్, ఉప సర్పంచ్ కంటే సాయికుమార్, సిద్దాపూర్ సర్పంచ్ గంగాసాగర్ విఠల్, ప్రకాష్ పటేల్, మారుతిరావ్ పటేల్, సంఘ కార్యదర్శి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. కాగా శనగలు దిగుబడి 7.5 క్వింటల్ నుండి 10 క్వింటల్ కీ చేయాలని, కౌలునామా విధానం ద్వారా శనగలు కొనుగోలు చేయాలని రైతులు కోరారు.



## కరీంనగర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు
# భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు
### ముస్లిం సోదరులకు అభినందనల వెల్లువ
### కరీంనగర్‌లో వెల్లివిరిసిన గంగా-జమునా తెహజీబ్







**కరీంనగర్ టౌన్ మార్చి 21 ( జనంసాక్షి)**
ఈద్–ఉల్–ఫితర్ పండుగను కరీంనగర్ అంతటా ముస్లిం ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునే ముస్లింలు కొత్త బట్టలు ధరించి ఈద్గాలు, మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సలేహ్ నగర్, చింతకుంట, వన్‌టౌన్ ప్రాంతాల ముందు ఉన్న ఈద్గాలు, అలాగే సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని ఈద్గాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆడంబరంగా, ఆనందంగా నమాజ్ చేశారు. ముస్లిం సోదరులను అభినందించడానికి అన్ని వర్గాల ప్రజలు చేరడంతో పండుగకు సామూహిక, స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. నమాజ్ అనంతరం పలువురు స్వీట్లు పంచుకుని ఆనందాన్ని పంచు కున్నారు. ప్రార్థనల సందర్భంగా నగరం లోని ఈద్గాల వద్ద ట్రాఫిక్ రాకపోకలను సజావుగా నిర్వహిం చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ముత్తారం మార్చి 21 (జనంసాక్షి):**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పలు కుటుంబాలను పరామర్శించారు. ముత్తారం గ్రామానికి చెందిన తూటి లక్ష్మణ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇటీవల గుండెపోటుతో కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళు లర్పించారు. అదే గ్రామానికి చెందిన తుండ్ల వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,నాయకులు అలువోజు రవీందర్,సల్ల సమ్మయ్య,మల్యాల రాజయ్య,రాగుల సతీష్, రవీందర్,అమ్ము కుమార్,చింతల రాజేందర్,అమ్ము శ్రీనివాస్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మిక సమస్యలు తీర్చే నిబద్ధత ఉన్న సంఘం టీబీజీకేస్
### ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 21 (జనంసాక్షి):**
సింగరేణి కార్మిక సమస్యలు గత గుర్తింపు కార్మిక సంఘంగా 70కి పైగా పరిష్కరించిన చరిత్ర టీబీజీకేఎస్ సంఘానిదేనని డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఓసిపి-3 బేస్ వర్క్ షాపును సందర్శించిన సందర్భంగా కార్మికులను కలుసుకొని మాట్లాడారు. కారుణ్య నియామకాలు తెలంగాణ ఇంక్రిమెంట్ 20లక్షల మ్యాచింగ్ ర్యాంక్ 18 నుండి 33 శాతం లాభాల వాటా పెంపు, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 14 క్యాడర్లు, 34 డెసిగ్నేషన్లకు క్యాడర్ స్కీం అమలు, వన్ పర్సెంట్ విద్యుత్ చార్జీల రద్దు ఏసీలకు ఉచిత విద్యుత్తు, ఇలా 70కి పైగా హక్కులు ఇవ్వడమే కాకుండా సింగరేణి కార్మిక వర్గం ఎప్పట ికప్పుడు స్వేచ్ఛగా పనిచేసుకునే వాతావరణం ఉండే విధంగా మేన ేజ్మెంట్ తో మాట్లాడిన సంఘంగా టీబీజీకేఎస్ నిలుస్తుందన్నారు. కానీ గత గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంగానే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగాని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకపోగా ఉన్న హక్కులను హరించే విధంగా ప్రవర్తిస్తున్నా యన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల కొరకై టీబీజీకేస్ ఎల్లవేళలా కార్మికుల పక్షాన పోరాడుతుందని త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తామని కార్మికులు తెలిపిన పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట టీబీజీకేస్ నాయకులు బేతి చంద్రయ్య, మామిడి తిరుపతి, బుర్కి రమేష్, రామ్‌చందర్, రాజేష్ తిరుపతిలు ఉన్నారు.

## అమెరికా యుద్ధాలు, నిరంకుశత్వాలపై
# విరుచుకుపడిన కవులు
### కరీంనగర్‌లో ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం



**కరీంనగర్ టౌన్ మార్చి 21 (జనంసాక్షి)**
అమెరికా సామ్రాజ్యవాద విధానాలు ప్రపంచ శాంతికి ముప్పుగా మారాయని, యుద్ధాలను ప్రోత్సహిస్తూ పంచభూతాల వినాశనానికి దారితీస్తున్నాయని కవులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కరీంనగర్‌లోని కోటా హైస్కూల్‌లో నిర్వహించిన ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు తమ కవిత్వాల ద్వారా నిరసన గళాన్ని వినిపించారు. విశ్వ సాహితీ కళా వేదిక, శరత్ సాహితీ కళా స్రవంతి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా. సిహెచ్. విజయకుమార్, ఆర్కిటెక్ట్ కోల అన్నారెడ్డి, కోటా గ్రూప్స్ విద్యాసంస్థల అధినేత డా. డి. అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు కవులకు ప్రపంచ కవితా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు అన్నాడి గజేందర్ రెడ్డి, డా. మిరియాల శ్రీనివాస్, కముటం రమేష్, యువ కవులు తరిగొప్పుల కుమారస్వామి, పోరండ్ల రాజేశం, కొత్తకొండ మంజుల, గుగ్గిళ్ళ జనార్ధనాచారి, నారాయణ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. కవితలు చదివిన కవులను శాలువాలతో సత్కరించి, సర్టిఫికెట్లను అందజేశారు.

## రంజన్ పండగ సందర్భంగా
# పారిశుధ్య కార్మికులకు సన్మానం



**కరీంనగర్ టౌన్ మార్చి 21 (జనంసాక్షి)**
పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమని 65వ డివిజన్ కార్పొరేటర్ మోసిన్ మొహియోద్దీన్ అన్నారు. శనివారం ఈదుల్ ఫితర్ (రంజాన్) పండుగను పురస్కరించుకుని డివిజన్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ఈద్ తోఫాలతో పాటు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండైనా వానైనా తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించే కార్మికుల శ్రమ వల్లే పట్టణం పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. పరిశుభ్రత వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని, ప్రజల ఆరోగ్యంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత ముఖ్యమని కొనియాడారు. అనంతరం కార్మికులను శాలువాలతో సత్కరించి, ఈద్ కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు అసద్, మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథ్ చెస్ అకాడమీ క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్ మార్చి 21 ( జనం సాక్షి )**
కరీంనగర్ బోయవాడలోని 58వ డివిజన్‌లో విశ్వనాథ్ చెస్ అకాడమికి చెందిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతినగర్, భగత్‌నగర్ ప్రాంతాల్లో చెస్ అకాడమీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అకాడమికి చెందిన క్రీడా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సాధించిన విజయాలను ఈ క్యాలెండర్‌లో పొందుపరిచినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ రాజయ్య, దుడ్డెల ప్రశాంత్, నాగుల రజిత్, చిన ఓజువల భాస్కర్, లక్ష్మణ రాజు, బ్యాంకు ఎల్లయ్య, అంతగిరి ప్రేమ్ కుమార్, లైన్ శివ, మల్లేశం, రమణాచారి, కొత్తకొండ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం - అంగరంగ వైభవంగా స్వామి కళ్యాణం
### దేవస్థానం కామాన్ కి భూమి పూజ చేసిన డాక్టర్ రేగొండ రాజేశ్
### కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**మల్లాపూర్, మర్చి 21(జనంసాక్షి) :** మండలం లోని గుండంపల్లి గ్రామ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా శనివారం రోజున విడిసి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సామాజికవేత్త కోరుట్ల విజయ హాస్పిటల్ అధినేత డాక్టర్ రేగొండ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని దేవస్థానం వద్ద కమాన్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేగొండ రాజేష్ మాట్లాడుతూ? కమాన్ కు అయ్యే ఖర్చు విజయ హాస్పిటల్ తరపున నిర్మిస్తాం అని తెలియజేశారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గుట్ట పైన మిగిలిన సీసీ రోడ్డు పనిని తొందర్లోనే పూర్తి చేస్తామని తెలియజేశారు. మల్లాపూర్ ఎస్ఐ అనిల్ కుమార్ స్వామివారిని దర్శించుకుని భక్తులు అధిక సంఖ్యలో ఉన్నందున భద్రత, వాహనాల పార్కింగ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, వివిధ గ్రామాల సర్పంచ్లకు, వివిధ పార్టీల నాయకులకు, పాత్రికేయులను ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, సర్పంచ్ పద్మ నరసయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు జక్కుల రాజేందర్, పాల్తపు రాజారెడ్డి, మారు శేఖర్, నేముళ్ల ప్రశాంత్, రెబ్బాస్ నర్సయ్య, అంతడుపుల గంగాధర్, తునికి రంజిత్, మినుముల రమేష్, సౌకాని శ్రీను, వడ్డే రెడ్డి, అండెం నరసయ్య, కొత్తపల్లి నవీన్, గున్నాల గంగరాజం ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ సంతోష్ యాదవ్, లక్ష్మారెడ్డి, దేవయ్య, నరేష్, కొమురయ్య, రాజా తిరుపతి, కిరణ్, అంజయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలల జలపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీను, ఎఏంసి డైరెక్టర్ నూతిపెల్లి రాజం, గొర్రె పెల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, కొత్తధామ్రాజుపల్లి, సర్పంచ్ లింబాద్రి, రొండ్ల రాజారెడ్డి, కిరణ్, పెంట శ్రీను, మల్లాపూర్ ఉప సర్పంచ్ సోమరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవీందర్, సోమయ్య, శ్రీను, లక్ష్మణ్, రమేష్, అశోక్, చింటూ, విజయ్, రాకేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.